విశాలాంధ్ర
అనకాపల్లి
ఆదివారం 20, జులై 2025



2350 పశువులకి థైలేరియా వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని పెదనాయుడు పాలెం, బోదువలస గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఉచిత థైలేరియా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సబ్బవరం ఏరియా పశు వైద్యశాల ఇంచార్జి సహాయ సంచా లకులు డా. చిట్టినాయుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో 2350 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. అలాగే 3 నెలలు వయసు దాటిన సంకరజాతి పశువులన్నిటికి మరియు ఆరు నెలలు చూలు దాటని పశువులన్నిటికి థైలేరియా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ కనక రాజు, గోపాల మిత్ర కిషోర్ పాల్గొన్నారు.

గిరిజనుల జీవితాలను నాశనం చేసే హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

విశాలాంధ్ర - దేవరాపల్లి : గిరిజనుల జీవితాలను నాశనం చేసే ఆదాని హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను వెంటనే రద్దు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు శనివారం అన్నారు.రైవాడ రిజర్వేయరు క్యాచ్ మెంట్ ఎరియా లో అదాని హైడ్రోపవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు కింద ఉన్న వేలాది ఎకరాల వ్యవసాయ భూములను బీడు భూములుగా మార్చే పరిస్థితి నెలకొందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ఉమ్మడి విశాఖ జిల్లాలో అత్యంత కీలకమైన రైవాడ ప్రాజెక్టు అని, ఒకప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కొరకు ఉపయోగ పడిందన్నారు తరువాత ఇప్పుడు విశాఖ ప్రజలకు ఐదున్నర లక్షలు మంది త్రాగునీటి అవసారాలు తీరుస్తుందని అలాంటి ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఎరియా అయిన,పెదకోట బోరు గెడ్డ వద్ద 1800 మేగవాట్లు, చింతలపూడి పంచాయతీ పరిదిలో శారదా నదిపై 900 మెగావాట్లుకు అధాని హైడ్రోపవర్ ప్లాంట్లు నిర్మాణానికి జీవో నెం 51ని విడుదలచేసిందన్నారు.భవిష్యత్ లో రైవాడ ఆయకట్టు రైతులు,గిరిజనులు పరిస్థితి అగమ్యగోచరంగా మారబోతుందని, రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూ వబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా లిఫ్ట్ పంపుడు స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అను మతులు మంజూరు చేయటంతో రాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను,ఇతర పేదలను వారి నివాసస్థలాలు నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేయడం దారుణ మన్నారు.దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. గిరిజనులు పోరాటాలను వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ ఆమోదం ఇవ్వడం, జీవో నెంబరు 51 ను విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు.సమగ్ర ప్రాజెక్ట్ రూపు రేఖలు,సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు,కొత్త స్థిర నివాసుల గురించి సమాచారం,వారి తెగలపై సామాజిక ప్రభావం,ప్రభావిత వర్గాలకు ప్రతి పాదిత పరిహారం ఉండాలన్నారు.ఎఫ్.ఆర్.ఎ లోని సెక్షన్ 6, వ్యక్తిగత కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్య వేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా ఉండాలి అని స్పష్టంగా పేర్కొంటుందని, దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్చ జరగలేదన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం.షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొందన్నారు.ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం ముందుకు రావటంలేదు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాన భ్రమనం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు మారిక ,రేగులపాలెంలో పవర్ ప్రాజెక్టు అనుమతులను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. అనంతరం మారిక రేగులపాలెం గిరిజనులతో సమావేశమై సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు,దేవరాపల్లి మండల కార్యదర్శి వేమల కన్నబాబు స్థానిక సర్పంచ్ దోమ్మంగి బోడెమ్మ, డి.నరసింహమూర్తి , జగన్నాథం నాయుడు, వీరన్న దొర పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు : మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర - చోడవరం : జూలై 19, ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏడాది కూటమి పాలనపై 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు చోడవరంలో శనివారం ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో చోడవరం శివాలయం వీధిలో ఇంటింటికి తిరిగి ఏడాది కూటమి పాలనపై ప్రజల నుండి అభిప్రాయాలను మంత్రి రామానాయుడు అడిగి తెలుసుకున్నారు. కూటమి పాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు వంటివని ప్రజలు తెలియజేశారని మంత్రి అన్నారు. ఏ గడపకు వెళ్ళినను హారతి నిరాజనాలతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పిల్లలందరికీ అమ్మ ఒడి ఇస్తామంటూ జగన్ ప్రభుత్వం మోసం చేసిందని, నేడు తల్లికి వందనం ఇంట్లో చదువుకున్న ప్రతి విద్యార్థికి అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలియజేశారు. మెగా డీఎస్సీలో 16,500 ఉపాధ్యాయ పోస్టులను తీసిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనని మంత్రి తెలిపారు. ఒక్కసారి అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్రం 50 ఏళ్ల వెనుకబాటుకు లోన్ అయిందని ఆవేదన చెందారు. వెంటిలేటర్ పై ఉన్నటువంటి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఐసీయూలోకి తీసుకొచ్చామని, మున్ముందు

సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామన్నారు. పింఛన్లను కనిష్టంగా రూ.4000లు, గరిష్టంగా రూ. 15000లు వరకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోను లేని విధంగా సంవత్సరానికి సుమారు 36 వేల కోట్లు రూపాయలు పింఛన్లు ద్వారా ప్రజలకు అందజేస్తున్నట్లు తెలియజేశారు. రెండు నియోజకవర్గాలకు సంబంధించి పెద్దేరు రైవాడ రిజర్వాయర్ల అభివృద్ధికి సుమారు 100 కోట్లు మేర నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - మునగపాక : ప్లాస్టిక్ ను మన జీవితాల నుంచి నిషేధించి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ పేర్కొన్నారు. మండలంలో వెంకటాపురం గ్రామంలో స్వచ్ఛాంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన ధరిచేరకుండా ఉంటాయాని,అందుకోసం బాధ్యత కలిగిన పౌరులుగా సమాజం నుంచి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించి మన వంతుగా సమాజం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కడియం అనురాధ,జిల్లా ఉపాధ్యక్షురాలు రేబాక మాలతి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్‌గా సూదికొండ మాణిక్యాల రావు

విశాలాంధ్ర - అనకాపల్లి : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతిరావు సూచనల మేరకు అనకాపల్లి జిల్లా కార్యవర్గ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర కార్యదర్శి బోని కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ ఎదురుగా గల ఒక ప్రైవేటు భవనంలో జరిగిన పార్టీ జిల్లా సమావేశం లో పార్టీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జి లను కార్యవర్గ సభ్యులను నియమించారు. పార్టీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ గా సూదికొండ మాణిక్యాలరావు, పార్టీ ఇంచార్జా పందూరి దుర్గారావు అధ్యక్షులుగా గంటా సూరిబాబు, ఉపాధ్యక్షులుగా కంకణాల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా పరవాడ అప్పారావు ,కార్యదర్శిగా తాటిపూడి గురుమూర్తి, కోశాధికారిగా తుత్తర నూకరాజు జిల్లా అడ్వైజర్ గా ఇనువసప్పల సత్యనారాయణ , జిల్లా అడ్వైజర్ గా సుహాసిని లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కార్యవర్గంగా నియమించబడిన నేతలు మాట్లాడుతూ. తమ మీద నమ్మకంతో తమకు బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టతకు పార్టీ నిర్మాణం కొరకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. నూతనంగా నియమించబడిన జిల్లా నాయకత్వం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలను పాటిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరూ సమర్ధవంతంగా పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయి మండల స్థాయిలో పటిష్టపరిచి రానున్న స్థానిక ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలియజేశారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా చిక్కాల రామారావు

విశాలాంధ్ర - పాయకరావుపేట : వైసీపీ రాష్ట్ర కార్య దర్శిగా మండలంలోని పెంటకోట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చిక్కాల రామారావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం చిక్కాల రామారావు పార్టీ మండల అధ్యక్షులుగా ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గా, విశాఖ ఉత్తర నియోజకవర్గం, నర్సీపట్నం నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా పని చేశారు. అలాగే పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ సమన్వ యకర్తగా, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. ప్రస్తుతం నియమించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శితో పాటు, పార్టీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిశీల కులుగా నియమించిన ముగ్గురులో చిక్కాల రామారావు ఒకరు. చిక్కాల రామారావుకు పదవి దక్కటం పట్ల నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్ప గించిన పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ బోధనతో మెరుగైన ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - కే.కోటపాడు : విద్యార్థులలో మంచి బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు నాయుడు అన్నారు. మెరుగైన బోధన ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని అన్నారు. శనివారం చౌడువాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన క్లస్టర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కని ప్రణాళిక తో తగిన కృత్యాలు ద్వార బోధించాలని అన్నారు. అలాగే సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు . విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి ఫౌండేషన్ బాగుండాలని ఎవరైనా ఎందుకు చదువ లేక పోతున్నారో గమనించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాల లో 100 శాతం హాజరు నమోదు జరగాలన్నారు. డ్రాపౌట్ గుర్తించి జాయిన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కె. సత్యనారాయణ డీవీడీ ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు కె రాజు పాల్గొన్నారు.

విజయవంతంగా ఎస్ఏఎస్ఏ.!

విశాలాంధ్ర - నక్కపల్లి : రాష్ట్రంలో ప్రతిష్టాత్మంగా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో కార్యాలయలలో చెత్తను తొలగించడంతోపాటు పట్నంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ తో సహా పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఉన్న చెత్తను తొలగించడంతోపాటు అన్నిచోట్ల ప్రజల్లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ అనే నినాదంతో వేంపాడుతోపాటు నక్కపల్లి ,వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, మూర్తి తోపాటు అంగన్వాడి, వెలుగు ,సచివాలయ, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలో గొల్లలపాలెం, నంగినారపాడు గ్రామాల రెవెన్యూ పరిధిలో ఉన్న రాయపురాజు చెరువులో ప్రభుత్వ అనుమతులు తీసుకొని మట్టి తవ్వకాలు చేస్తున్నట్లు విశాఖ ఉమ్మడి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి ఇందల వెంకట రమణ స్పష్టం చేసారు.అయితే ఈ విషయమై తమ రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ గురువారం చేసిన వ్యాఖ్యలను ఇందల వెంకట రమణ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నంగినారుపాడు గ్రామంలో 0.47 సెంట్లుకు మట్టి ఫీలింగ్ కొరకు సబ్బవరం మండలం తహశీల్దార్, ఇరిగేషన్ అధికారుల నుండి జీవో నెంబర్ 203 ప్రకారం అనుమతి తీసుకొని మట్టి తవ్వకాలు జరిపామని తెలిపారు. ఆ జీవో గురించి కనీసం తెలుసుకోకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదని ఆయన ఆరోపించారు.రాయపురాజు చెరువు నంగినారపాడు రెవెన్యూలో సుమారు 100 ఎకరాలు ఉందని గమనించాలన్నారు.ఆ గ్రామ సర్పంచ్ కు దీనిపై అవగాహన లేదని ఆరోపించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే అయినా ఈ చెరువు పై అవగాహన ఉండాలి కదా అని ప్రశ్నించారు. నంగినారపాడు రెవెన్యూలో గల సర్వే నెంబర్ 79లో 76.90 సెంట్లు 61 లో 20.38 సెంట్లు భూమికి సబ్బవరం తాసిల్దార్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన అనుమతులు ప్రకారం మట్టి తవ్వకాలు జరిపామన్నారు. ఇది కేవలం గొల్లల పాలెం రెవెన్యూ కి సంబంధించినదని అనడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని అయన హెచ్చరించారు. అధికారం కోల్పోయిన స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు మతిభ్రమించి అదీప్ రాజును తప్పు తోవ పట్టిస్తున్నారని, వారిని నమ్మి ఈ రకమైన ఆరోపణలు అదీప్ రాజ్ చేసి తన స్థాయిని తగ్గించుకోవద్దని ఆయన హితవు పలికారు.

పాఠశాల సముదాయ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : ప్రతీ ఉపాధ్యాయుడు ప్రతీనెలా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ లను సద్వినియోగం చేసుకుని విద్యార్థులలో ఆశించిన ఫలితాలు సాధించేలా కృషిచేయాలని మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు.శనివారం మండలంలో నక్కపల్లి, చినదొడ్డిగల్లు, వేంపాడు, గొడిచర్ల క్లస్టర్ పాఠశాలల కేంద్రంగా ఈ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది పాఠశాల విద్యలో చేపట్టిన సంస్కరణలపై ప్రతీ ఉపాధ్యాయుడు అవగాహన కల్పించుకోవాలన్నారు.ఈ సందర్భంగా చినదొడ్డిగల్లు హైస్కూల్ లో హెచ్.ఎమ్. బాలాజీ, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తరగతులను మండలవిద్యాశాఖాధికారి నరేష్ పర్యవేక్షించారు. ఆయన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో బోధించిన పాఠం ఆధారంగా సృజనాత్మకంగా మాట్లాడించే నైపుణ్యం పెంపొందించాలన్నారు. పాఠ్యబోధనతో పాటు విలువలు బోధించాలన్నారు.తాను పాఠశాలలు సందర్శించే సమయంలో ప్రతీ విద్యార్థికీ చదవడం రాయడంపై పరిశీలన జరుపుతామన్నారు. ప్రతీ అంశాన్ని కృత్యాల ఆధారంగానే బోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో వేమగిరి నూకరాజు, హెచ్.ఎమ్ లు. నాగన్నదొర, జయశ్రీ, లతోపాటు నక్కపల్లి హైస్కూల్ హెచ్.ఎమ్. వి.విజయ, పలు పాఠశాలల హెచ్.ఎమ్‌లు శ్రీలక్ష్మి, చినతల్లి ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, నానాజీ, సీ.ఆర్.పీ లు శేఖర్, అప్పారావు, దేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

విశాలాంధ్ర - అనకాపల్లి : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో పరిశుభ్రత కీలకమని భావిస్తూ, "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన శ్రమదాన కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వం వహించారు.పోలీసు అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, కార్యాలయ ప్రాంగణం, వాహనాల పార్కింగ్ స్థలాలు, రికార్డు గదులు, ఇతర ప్రదేశాలను శుభ్రం చేశారు. చెత్తను తొలగించటం, మొక్కల చుట్టూ కలుపు తీయటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం కార్యక్రమంలో భాగమయ్యాయి.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... "స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాది. ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన కల్పించటం పోలీసుల బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి ఒక్కరు తమ నివాస ప్రదేశాలు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో భాగంగా చెత్త నిర్వహణ కోసం ప్రత్యేకంగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్‌లు, ప్లాస్టిక్ గ్లాసులు వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు బాల సూర్యరావు, లక్ష్మీ, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, అంజిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొని పరిశుభ్రతకు తమ వంతు కృషిని అందించారు.

కోటవురట్ల డిప్యూటీ ఎంపీడీవోగా కూర్మారావు

విశాలాంధ్ర - కోటవురట్ల : కోటవురట్ల మండలం డిప్యూటీ ఎంపీడీవోగా కూర్మారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన విజయనగరం జిల్లా ఆముదాలవలస మండలం సంకలి గ్రామ పంచాయతీ లో గ్రేడ్ - 1 కార్యదర్శిగా పని చేశారు. ప్రభుత్వం ఆయనకు పదోన్నతి కల్పిస్తూ కోటవురట్ల మండలం డిప్యూటీ ఎంపీడవో నియమించారు. ఇప్పటివరకు ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తున్న రఘురాం నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శులు రఘురాం, నరసింహారావు, శ్రీనివాసరావు, కిరణ్‌లు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి, సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూర్మారావు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సహాయ సహకారాలతో పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

కోటవురట్ల : శుక్రవారం రాత్రి మరియు శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి జల్లూరు ప్రధాన కూడలి లో ఉన్న చింత చెట్టు నేల కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. చింత చెట్టు దగ్గరలో రెండు షాపులు ఉన్నందున చెట్టు షాపుల మీద పడటంతో షాపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. భారీ వర్షం కారణంగా రోడ్లు అన్ని జలమయమయ్యాయి. ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు వర్షపు నీరుతో చెరువును తలపిస్తుంది. దీంతో ద్విచక్ర వాహనదారులు, బాటచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పైన ఉన్న నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు, ప్రజలు కోరారు.

సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్వాసిత రైతుల భూములు రీ సర్వే చేయాలి

విశాలాంధ్ర - కశింకోట : మండల ప్రజా పరిషత్ సమావేశం మండల కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎంపీపీ కలగ లక్ష్మి, గున్నయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉగ్గిన పాలెం సర్పంచ్ కలగ గున్నయ్యనాయుడు మాట్లాడుతూ తాళ్లపాలెం,ఉగ్గినపాలెం సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్వాసిత రైతులు 400 మంది ఉన్నారు. అని వాళ్ల భూమిని రైతుల సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి బాగోలేదనీ అన్నారు. వాటికి వైభవం తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పశువైద్యాధికారి చైతన్య మణి మాట్లాడుతూ మండలం లోని 25 గ్రూపుల. గోకులం షెడ్ లు పూర్తి అయ్యాయి అన్నారు . మరో 50 షెడ్ల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. పలువు సర్పంచులు వారివారి గ్రామాల్లో ఉన్న నీటి సమస్యపై,విద్యుత్ అంతరాయాలపై సంబంధిత శాఖ ల అధికారులను ప్రశ్నించారు. వాటి పరిస్థితి నీ బట్టి సత్వర చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. బెల్ట్ షాపులు గ్రామాల్లో ఎక్కడికెక్కడ విరవిగా పెరిగిపోయాయని తాళ్లపాలెం ఎంపీటీసీ లగిశెట్టి భవానీ గణేష్ తెలపడంతో ఎక్సైజ్ సీఐ గణేష్ సమాధానం ఇస్తూ వాటిని పూర్తిగా అరికట్టామని ఏమైనా ఉంటే ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. తాహసిల్దార్ తిరుమలరావు మాట్లాడుతూ గ్రామం లోని భూ సంబంధిత సమస్యలు తమ దృష్టికి వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశ అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ నిషేధం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు దంతులూరు శ్రీధర్ రాజు, వైస్ ఎంపీపీలు పెంటకోట జ్యోతి నమ్మి మీనా, ఎంపీడీవో వి.వి రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో తోట రావు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీరాంపురంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వద్దు, జ్యూట్ ముద్దు అని నినాదాలు చేశారు. అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సింగిల్ యూజర్ ప్లాస్టిక్ కి స్వస్తి పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

విశాలాంధ్ర - సబ్బవరం : పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి పిలుపునిచ్చారు. మండలంలోని మొగలిపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర భాగంగా పాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు. అనంతరం మొక్కల నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతగా ఉంచడం ద్వారానే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అలాగే స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో ఎంఈఓ ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా కార్యాలయ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రపరిచి, స్వచ్ఛ్ ఆంధ్ర మరియు ప్లాస్టిక్ రహిత పరిసరాల కొరకు నినాదాలు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గండి వంశీ దీప్, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు భరణికన సాయినాధరావు, బోండా సత్యారావు, కె.రామకృష్ణారాజు, దాసరి రమణ, బలిరెడ్డి అప్పారావు,బోండా కళ్యాణ్ ,గ్రామ సర్పంచ్ గండి అరుణ, ఎంపీటీసీ తమరాన బంగారు నాయుడు, పంచాయతీ సెక్రెటరీ జి. రజిని కుమారి, అంగడి నానాజీ, గండి శ్రీను, బైలపూడి రాంబాబు, సచివాలయ సిబ్బంది,అంగనవాడి టీచర్స్, ఎం ఆర్ సి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT ANAKAPALLE

EA87/2025 In EP No: 14/2024 In A.R.C. No. 1396/2010

Between:
Margadarsi Chits Private Limited, Annanagar Branch,
Rep. By It's Branch Manager ...DHR
And
S. Parvathi and others ...JDRs

నోటీసు

JDR-8 : Mr. K. Sai Satyanarayana Legal heir of JDRs6, Age 59 years, S/o. K.J. Prasada Rao (Late), D.No. 4-31/2, Main Road, Sabbavaram, Anakapalli Dist. Vizag - 531035

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వాది తనకు రావలసిన బాకీ రూ. 16,63,871/- (అక్షరాలా పదిహేను లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల డబ్బై ఒకటి రూపాయలు) గాను E.Pలో వేసినందున, పై అమలు పిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తేది. 06-08-2025న ఉదయం గం. 10.30 ని॥లకు పైన ఉదహరించిన కోర్టులో స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.ఆర్. జోగారావు, అడ్వకేట్,
అనకాపల్లి.
సెల్ : 9640783303

చిన్ననాటి మిత్రుడు కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన 1994-1995 మునగపాక పదవతరగతి బ్యాచ్ మిత్రుడు శొంఠియన నాగేశ్వరరావు బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందారు.శనివారం పెదకర్మ రోజున ఆ కుటుంబానికి 50 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండు, బియ్యం బస్తా, సరుకులు అందజేశారు.మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో యల్లపు సత్యనారాయణ,ఆడారి వెంకట సత్యనారాయణ (పాటిపల్లి), కాండ్రేగుల కృష్ణ ప్రసాద్,దొడ్డి రమణ,కమాండర్ పట్టాభి,కర్రి భాస్కరరావు,శరగడం ఆది విష్ణు, డాక్టర్ రవి,వియస్ఎస్ అప్పారావు,యల్లపు నాగేష్,దొడ్డి రామకృష్ణ,ఆడారి పద్మ,కాండ్రేగుల జానకిరామ్, కొయిలాడ శివాజీ, ఎల్లపు త్రినాధ,పోలి కిరణ్, గుప్త, దాడి జయవాణి, టీవీ రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలలో మౌలికవసతుల కల్పనకు పెద్దపీట

రాష్ట్ర టిడ్కో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేములపాటి అజేయ్ కుమార్

విశాలాంధ్ర - అనకాపల్లి : టిడ్కో కాలనిలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర టిడ్కో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేములపాటి అజేయ్ కుమార్ అన్నారు.మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ తో కలిసి నియోజకవర్గంలో 84వ వార్డు శిరసపల్లి, కొండ కొప్పాక , సత్యనారాయణపురం గ్రామాలలో టిడ్కో కాలనిలలో అధికారులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గృహల కాంట్రాక్టులకు 13వేల కోట్ల రూపాయిల బకాయిలను పెట్టారని, అప్పుడు జగన్ మోహన్ రెడ్డి చేసిన పనులవల్లే ఇప్పుడు పేదల ఇళ్లకు శాపంలా మారిందని అన్నారు. త్వరలోనే టిడ్కో కాలనీలలో మౌలికసదుపాయలు పనులు పూర్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా కొన్ని టిడ్కో కాలనీలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్

ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో హౌసింగ్ చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆయనకు తీర్థ ప్రసాదం అమ్మవార చిత్రపటాన్ని మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. సహాయ కమిషనర్ ఆలయ ఈవో కే ఎల్ సుధారాణి,టిడ్కో హౌసింగ్ ఎస్సీ డి నరసింహమూర్తి, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాకలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.గ్రామంలో ఏర్పాటు చేస్తున్న అండర్గ్రౌండ్ పైపులైన్ పనులను శనివారం ఆయన పరిశీలించారు.గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ అండర్గ్రౌండ్ పైప్లైను అభివృద్ధి పనులను గ్రామంలో పాత పంచాయతీ నుంచి ఆడారి పోలయ్య ఇంటి వరకు సుమారు 200 మీటర్లు వరకు కొత్తగా అండర్గ్రౌండ్ పైప్లైన్ వేస్తున్నట్లు సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.

స్వచ్ఛతను ప్రజలందరూ బాధ్యతగా భావించాలి : జిల్లా కలెక్టర్ శ్రీ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - మాకవరపాలెం : ప్రతి పౌరుడు పరిశుభ్రతను జీవితంలో భాగంగా భావించి దాని కోసం చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. మాకవరపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమం స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను నిర్వర్తించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి మండల ప్రాథమిక పాఠశాల వరకు విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది తదితరులతో కలిసి స్వచ్ఛత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర మిషన్ విజయవంతం కావాలంటే గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంట్లోనూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ప్రభుత్వం నియమించిన క్లాప్మిత్ర లకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని చెప్పారు. పరిశుభ్రత ఉండే చోటే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. అలాగే, గ్రామాల్లో ప్రతి రోజూ ప్లాస్టిక్ వస్తువులు వినియోగం చేస్తున్నారని, వీటి వల్ల భూమికి, నీటికి కలుషితం ఏర్పడుతున్నదనీ, వాటిని నిషేధించకపోతే భవిష్యత్తు తరాల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. "ప్లాస్టిక్ లేని గ్రామాల వైపు పయనించాలి. ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులు, నార సంచులు వినియోగించాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా, పాఠశాలలో నిర్వహించిన డ్రాయింగ్, ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనంలో పాల్గొని, వారికి ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీఓ వి.వి. రమణ, జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ఎంపీడీవోలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎస్హెచ్జీ సభ్యులు, ఉపాధి హామీ వర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు . మండలంలో జెడ్పి అతిథి గృహాన్ని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్ని వార్డులు తిరిగి రికార్డులను పరిశీ లించారు. రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ అతిధి గృహాన్ని సందర్శించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

విఆర్ఓ మృతి

బుచ్చయ్యపేట - విశాలాంధ్ర : మండల కేంద్రం బుచ్చయ్య పేట విఆర్ఓ మొలిపాక ఈశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో మండల తహసీల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దారులు తోటి రెవిన్యూ సిబ్బంది మృతుని కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

విశాలాంధ్ర - కోటవురట్ల : ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకతతో కూడిన విద్య బోధన చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఉపాధ్యాయులు విద్య బోధనలలో గుణాత్మకతతో కూడిన అంశాలను జోడించి విద్యార్థులకు బోధన చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికీ చదువు పట్ల ఆసక్తి కలిగేలా తీర్చిదిద్దాలన్నారు. చిన్నప్పటినుండే క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుకుమార్ వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే వృద్ధి, మనుగడ : మంత్రి నిమ్మల

విశాలాంధ్ర - చోడవరం రూరల్ : జూలై 19, విద్యతోనే వృద్ధి మనుగడ సాధ్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు మండలంలోని గాంధీ గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో శనివారం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళను మంత్రి పరిశీలించారు. అనంతరం ఎంపీ నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ నూతన భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే వ్యవసాయ యాంత్రికరణలో డ్రోన్ పద్ధతిలో పిచికారి మందులు జల్లే యంత్రాన్ని ప్రారంభించారు జాబ్ మేళాలో 150 మంది వరకు నిరుద్యోగులు నమోదు చేసుకున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ అధికారి సూర్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గాంధీ గ్రామ సర్పంచ్ గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు . అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలో మంత్రి టీజీ భరత్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ , ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో అనకాపల్లి జోన్లో ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు . నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ మరియు ఏఎమ్ఎన్ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి కాంట్రాక్టర్ లతో సమీక్షించారు . సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు . అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి వారు ప్రభుత్వం నుండి కోరుతున్న వాటిని, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు .అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏఈటీఎల్ కేంద్రాన్ని సందర్శించి ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం , వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు . అనంతరం పలు సంస్థలను సందర్శించారు . సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు . 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు .

స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకించండి

విశాలాంధ్ర - అనకాపల్లి : ప్రజలపై విపరీత ధారాలు పెంచే , ప్రైవేటీకరణ దిశగా వెళ్లే విద్యుత్ స్మార్ట్ బిగించడానికి వ్యతిరేకిస్తూ పట్టణ పౌరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం గవర పాలెం పీలా వెంకటరెడ్డి నాయుడు వీధి, ఉమెన్స్ కాలేజీ రోడ్డులో ఉదయం 7 గంటల నుండి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు ఇస్తూ స్మార్ట్ మీటర్లు గురుంచి తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి పెంటకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఈ మీటర్లు బిగింపు వల్ల రానున్న కాలంలో పోస్ట్ పెయిడ్ మీటర్లు ప్రిపెయడ్ గా మారిపోతాయని, అలాగనే డిమాండ్ ఉన్నప్పుడు మనకు విపరీతంగా రేట్లు పెరిగి బిల్లులు అదనంగా పేరుకుపోయే ప్రమాదం ఉన్నదని, దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ బాగా స్పందించి ఎంత ప్రమాద కరమైన స్మార్ట్ మీటర్లను మేము బిగించమని తెలియజేశారు. అలాగనే స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే మేము అడ్డుకొని ఎదుర్కొంటామని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆ వీధిలో ప్రచార క్యాంపన్లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాళ్ల తేలయ్యబాబు ప్రతీ ఇంటి కి స్మార్ట్ మీటర్ల బిగించ వద్దనే స్టిక్కర్లు అంటించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు వి. సూర్యపారావు, పిల్ల సూరిబాబు పెంటకోట శ్రీనివాసరావు (మెకానిక్) స్థానికంగా ఉన్న మహిళలు అందరూ విస్తృతంగా పాల్గొన్నారు.

రాబోయేది జగనన్న ప్రభుత్వమే : మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

విశాలాంధ్ర - గొలుగొండ : 2029 వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వివిధ ప్రభుత్వ పథకాలకు కార్యకర్తలే బటన్లు నొక్కుతారని నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. శనివారం గొలుగొండ మండలం ఎర్రవరం సమీపంలోఅడవి రాజుల బాబు గుడి ఆవరణలో గొలుగొండ వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కొర్రిపోలు పాణి కాంతారాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెట్ల ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అంటూ నమ్మబలికి గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు ప్రజలను నెట్టేట ముంచేసారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో కులం మతం చూడకుండా అర్హత ప్రామాణికంగా పథకాలు అందించారని కానీ నేడు వృద్ధాప్య పెన్షన్ కూడా ఇవ్వలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. గ్రామస్థాయి నుండి వైసిపిపార్టీని బలోపేతం చేసేందుకే గ్రామ కమిటీలు నియమించడం జరిగిందన్నారు. కమిటీల నియామకంలోనర్సీపట్నం నియోజకవర్గంలో మొదటి స్థానంలో గొలుగొండ మండలం నిలిచినందుకు నాయకులను కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 21 నుండి ఆగస్టు 4 వరకు గ్రామాల్లో చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు మోసపూరితవని ప్రజలందరికీ వివరించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ముందుగా పలువురునాయకులు మాజీ ఎమ్మెల్యే గణేష్ ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు జక్కు నాగమణి, సుర్ల ఆదినారాయణ, ఏ ఎల్ పురం ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్ వాలంటీర్ విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు పరవాడ కవి తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - మునగపాక : చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ అన్నారు. మండలంలో నాగవరం, మల్లవరం, అప్పికొండ వాని పాలెం గ్రామాలలో "సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం"కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కిందన్నారు.ప్రధానంగా పెన్షన్ లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం రూ.వెయ్యి పెంపు చేయగా,వైసీపీ ప్రభుత్వం రూ.250 మాత్రమే పెంచిందన్నారు.కూటమి ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి ఏడాది పాలనను బేరీజు వేసుకొని చూడాలన్నారు.రూ.3000గా ఉన్న దివ్యాంగుల ఫించన్ను ఒకేమారు రూ.6000 కు పెంచడం జరిగిందని తెలిపారు.అలాగే ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 67 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు.రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు.అందుకే ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్మమని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ గోవింద,మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోటశ్రీ రామమూర్తి,మండల రైతు అధ్యక్షుడు మళ్ల శేషు,టీడీపీ సీనియర్ నాయకులు పాలిపిని అప్పారావు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ : నకిలీ మద్యం తయారుపై సమగ్ర విచారణ జరిపించి సంబంధిత దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా నాయకురాలు పి.మాణిక్యం డిమాండ్ చేశారు. పరవాడ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు అయినప్పటికీ నేటికీ దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొన్నేళ్లుగా పరవాడ కేంద్రంగా నకిలీ మద్యాన్ని తయారుచేసి కొందరు వ్యాపారులు బెల్టు షాపులకు సరఫరా చేయడమే కాకుండా మద్యం షాపుల్లోనూ విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం దారుణం అన్నారు. ప్రమాదకరమైన స్పిరిట్ తో తయారు చేసిన నకిలీ మద్యం తాగి ప్రజల జీవితాలు నాశనం అయిపోతున్నాయని ఈ సందర్భంగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ సంపాదనే లక్ష్యంగా కొందరు మద్యం వ్యాపారులు ఓ పక్క కల్తీ మద్యంతోను, మరోపక్క నకిలీ మద్యంతోను వ్యాపారాలు సాగిస్తున్నారని ఇటువంటివాటిని అరికట్టడంలో ప్రభుత్వం యంత్రాంగం కూడా పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నకిలీ మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు ఎం. బంగారమ్మ, సెక్రటరీ తుంపాల అన్నపూర్ణ, నాగదేవి, రాజకుమారి, కె కృప తదితరులు పాల్గొన్నారు.

నా ఇల్లు, నా గ్రామం, నా రాష్ట్రం స్వచ్ఛతే మా ధ్యేయం

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతీ నెల మూడో శనివారం ప్రత్యేక పారిశుధ్యంగా స్వర్ణ - ఆంధ్ర, స్వచ్ఛ- ఆంధ్ర అనే నినాదంతో చోడవరం ఎంపీడీవో పి ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని పట్టణంలో శనివారం నిర్వహించారు. పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలని, తద్వారా ప్రజలు అందరూ మంచి ఆరోగ్యం కలిగి ఉంటారు అని అన్నారు. గ్రామంలో ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం ముందుకువచ్చి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి తడిచెత్తను, పొడి చెత్తను వేరు చేసి, ప్లాస్టిక్ ని నిషేదిస్తూ ప్రతిజ్ఞ చేశారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తయారు చేయాలి : డిఆర్డిఏ పిడి సచిదేవి

విశాలాంధ్ర - యస్.రాయవరం : ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ముఖ్య ఉద్దేశం అని డిఆర్డిఏ పిడి పాయకరావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి సచిదేవి అన్నారు. శనివారం మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ రహిత వస్తువులను పరిశీలించి పలు సూచన చేసి కొబ్బరి మొక్కను నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామంలోని పరిశుభ్రతతో పాటు మొక్కల పెంపకం పై దృష్టి సారించాలని అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగించకుండా నిషేధించడం పై చర్చించారు. స్థానిక మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు ఈ ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టంపై చిన్నపాటి నాటికను ప్రదర్శించారు .మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి అంగనవాడి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరము పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సౌజన్య, వెలుగు ఏపిఎం శివప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ,కొరుప్రోలు పిఎసిఎస్ అధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి ,గ్రామ పెద్దలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే శ్రేయస్కారం

విశాలాంధ్ర - కోటవురట్ల : ప్లాస్టిక్ రహిత సమాజమే మానవ జాతి మనుగడకు శ్రేయస్కారమని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వస్తువులు వాడకం వలన కలిగే అనర్థాలపై మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లలో తీసుకువచ్చే ఆహార పదార్థాలను తినడం వలన క్యాన్సర్, స్త్రీలకు గర్భకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత మరుగుదొడ్ల వాడకం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. కైలాసపట్నం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆశా కార్యకర్తలు వెలుగు సిబ్బంది గ్రామంలో ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి రఘురాం, ఎంఈఓ రామారావు, పంచాయతీరాజ్ ఏఈ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ వరప్రసాద్, ఉపాధి హామీ పథకం ఏపీవో నాగరాజు, కోటవురట్ల పంచాయతీ కార్యదర్శి నరసింహారావు శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఐదుగురు అరెస్ట్ : ఇంచార్జ్ డిఎస్పి మోహన్‌రావు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డు రోడ్డు తిమ్మాపురంలో ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ఇంచార్జ్ డి.ఎస్.పి. బి. మోహన్ రావు తెలిపారు శనివారం అడ్డరోడ్డులో ఉన్న నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీన రాత్రి శ్రీనివాస కళ్యాణ మండపం వద్ద వాచ్ మెన్ గా పని చేస్తున్న ఈగలపాటి నాగేశ్వరరావు అనే వ్యక్తిపై గుర్తుతెలియని తెలియని వ్యక్తులు దాడి చేయడం జరిగింది ..దీంతో సిఐ ఎల్ .రామకృష్ణ, ఎస్సై ఏ.విభీషణరావు సంఘటన స్థలం చేరుకొని కేసు విచారణ ప్రారంభించారు .విచారణ చేస్తున్న సమయంలో కొన్ని విషయాలు పోలీసుల దృష్టికి రావడంతో జరిగిన సంఘటనపై తీవ్రమైన ఆరా తీశారు. కొందరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తిని దాడి చేయడానికి వచ్చామని అయితే మరో వ్యక్తిపై దాడి చేయడం జరిగిందని విచారణలో తేలింది. అయితే మేడిశెట్టి నూకేశ్వరి అనే మహిళ నుంచి లక్ష రూపాయలు సఫారీ తీసుకుని నలుగురు వ్యక్తులతో కలిసి అడ్డరోడ్డుకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిపై దాడి చేయడానికి వచ్చినట్లు విచారణలో తేలింది. దీని కారణము గతంలో ఇద్దరి మధ్య జరిగిన కొన్ని సంఘటనలే కారణమని దీంతో నూకేశ్వరి తోపాటు కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి చెందిన బర్రె పైడిరాజు ,సాగర సామియేలు, కేసరపూడి జాను ప్రసాద్ , రాయుడు రాజు కుమార్ లు కేసు నమోదు చేశామని అయితే అసలు వ్యక్తి కాకుండా మరో వ్యక్తి గాయపడ్డాడని తెలిసి మరల అనుకున్న వ్యక్తిపై దాడి చేద్దామని వచ్చి సమయంలో అడ్డరోడ్డు సమీపంలో ఒక ప్రైవేట్ లేఔట్ వద్ద స్థానిక పోలీసులకు పట్టుబడ్డడంతో అరెస్టు చేసి నిమిత్తం కోర్టుకు తరలించినట్లు డి.ఎస్.పి వెల్లడించారు .ఈ కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించడంలో నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఐ ఎస్సై లు వీరు పట్టుబడ్డారని ఆయన తెలిపారు. వారి నుంచి సెల్ ఫోన్ లు, దాడి ఉపయోగించిన ఇనుప రాడ్డు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.